# సినీ వినీలాకాశంలో మస్త్ పాటతో తారాజువ్వలా దూసుకుపోయిన నటుడు

సామర్ల లక్ష్మీరాజ్




ఊహించండి!

ఒక్కసారి ఊహించుకోండి...

ఓ పెద్ద థియేటర్లో నాలుగు వందల ప్రేక్షకులు...

ఊపిరి బిగబట్టి ఒకేవైపు...

రెప్ప వాలిస్తే ఏది మిస్సవుతుందో అన్న ఆతృత...

ఎదురుగా వెండి తెర వేలుపు...

అక్షయ్ కుమార్!

రేబాన్ గ్లాసులతో... చిక్కటి చీకటంత నల్లటి దుస్తుల్లో ఆమెనే చూస్తూ...

శ్వేతవర్ణపు వస్త్రాల్లో మెరిసిపోతున్న రవీనా...

మస్త్... మస్త్... మస్త్‌గా...

ఎస్! అది ఖచ్చితంగా మస్త్, మస్త్ గీతమే... స్ప్రింగుల్లా కదులుతూ వారిద్దరు ఆ పాటకు అనుగుణంగా నాట్యం చేస్తోంటే. ..

ఆ సినిమా హిట్!

ఆ పాట సూపర్ హిట్!!

ఆ హీరో సూపర్ డూపర్ హిట్!!

ఖచ్చితంగా తూ... ఛీజ్... బడీహై... మస్త్ మస్త్... మస్త్ గీతం అక్షయ్‌దే...! అందులో సందేహం లేదు! ఆ చిత్రం — ఆ పాట ... ఆ సంవత్సరం ఖచ్చితంగా అక్షయ్ కుమార్‌దే! 1994వ సంవత్సరం — అక్షయ్‌కుమార్ ఎదిగిపోయాడు హీరోగా!

తారాజువ్వలా తన ప్రత్యర్థులను దాటుకుని నటుడిగా తన స్థానాన్ని స్థిరపరిచేసుకున్నాడు.

చిత్ర పరిశ్రమ విచిత్ర పరిశ్రమే! ఓ హిట్టుంటే ఆకాశానికెత్తేస్తూ ... ఓ ఫట్

ప్రశ్నిస్తే...

"నాకసలు ఫ్రెండ్స్ లేరు!" టక్కున సమాధానం...

"మీ తల్లి, చెల్లి, తండ్రి గురించి?"

"వాళ్లు నా హితులు, సన్నిహితులు! నా కుటుంబం" గంభీరంగా చూస్తూ...

"ఖాళీ సమయాల్లో...?"

"బీచ్‌కి వెళతాను. అది నా ఫేవరేట్ ప్లేస్!"

"అక్కడ..."?

"నడుస్తాను! ఈతకొడతాను! మాట్లాడతాను!"

"ఎవరితో"

"నాతో ... నే!"

ఒక్క క్షణం మౌనం!

"బీచ్‌లో జనం చుట్టుముడితే?"

"నేను వెళ్లేది తెల్లవారుజాము నాలుగున్నరకు!"

"నటుడిగా ఎదిగారా?"

"లేదు! ఖచ్చితంగా నో అనే చెబుతాను. నా నటనలో ఇంకా మెచూరిటీ రాలేదు. ఆ సామర్థ్యాన్ని సాధించాలి!" పట్టుదలగా...

"మీకో జోక్ చెప్పనా?" ఉత్సాహంగా అంటూ...

"ఓసారి జిమ్‌కి వెళ్లాను. సభ్యత్వం ఇవ్వము అని అన్నారు. కారణం నేను యాక్టర్‌నట! నేను "చూడండి నాకసలు యాక్టింగే రాదు. నేనునటుడిని కాదు!" చెప్పాను. తనమీద తనే జోక్ ప్లేచేస్తూ...

"ఈ పొజిషన్ మార్పుతెచ్చిందా?" అని ప్రశ్నిస్తే....

"ప్రతిమనిషి మారుతుంటాడు. అతని ఆలోచనలు, అభిప్రాయాలు మారుతుంటాయి. రాయికూడా కొన్నాళ్లకి తన ఆకారాన్ని మార్చుకుంటుంది" జీవిత సత్యాన్ని వెల్లడిస్తూ..

"ప్రఖ్యాత వ్యక్తుల్లా ఈ పేరు ప్రతిష్టలు మీలో నిర్వేదాన్ని తెచ్చిందా?"

"కాదు! నేనింకా ఆ స్థాయికి ఎదగలేదు. నా లైఫ్ అంటే నాకెంతో ఇష్టం! ఈ స్థాయి తృప్తిగా వుంది. నో... ఎంప్టీనెస్" స్పష్టత ఆ గొంతులో ధ్వనిస్తూ...

"అద్దంలో మీ ప్రతిబింబం?"

"అందరూ నా అందాన్ని మెచ్చుకుంటారు. కానీ నన్ను నేను చూసుకుంటే... ప్! ఇంకా ఏదో ఇన్‌సెక్యూరిటీ నాలో తొంగిచూస్తూ..." నిజాయిగా ఒప్పుకుంటూ...

"పిల్లలంటే ఇష్టమా?"

"చాలా చాలా ఇష్టం!"

"అయితే వివాహమయ్యాకా?"

"ఆ... ఆగండి! ఒక్కడివే కంటాను. ఏదో ఇంటిపేరు నిలబడితే అదే చాలు" బిగ్గరగా... తెరలుతెరలుగా నవ్వుతూ! ఆ నవ్వులో తృప్తి! సంతృప్తి!!

* * *